



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం 16 జనవరి 2025


# ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణ

## : అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, కొండా సురేఖ



మెదక్ మేజర్ న్యూస్...ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్ధవంతంగా కార్యాచరణను అమలు చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్చి మంత్రి కొండా సురేఖ కలెక్టర్లను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నూతన పథకాలను నిబద్ధతతో అమలు చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి సురేఖ సూచించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 26 జనవరి 2025 నాటికి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు రాహుల్ రాజ్, వల్లూరు క్రాంతి, మిక్కిలినేని మను చౌదరిలతో ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా



మిగతా 8లో

# ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణ : మంత్రి కొండా సురేఖ

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి....ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణను అమలు చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్చి మంత్రి కొండా సురేఖ కలెక్టర్లను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నూతన పథకాలను నిబద్ధతతో అమలు చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి సురేఖ సూచించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 26 జనవరి 2025 నాటికి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ , సంగారెడ్డి,మెదక్ సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు వల్లూరు క్రాంతి, రాహుల్ రాజ్,మిక్కిలినేని మను చౌదరిలతో ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.



రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు,

మిగతా 5లో

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలి

- లబ్ధిదారుల ఎంపికలో ఫిర్యాదులు రావద్దు.
- నిర్మాణం పూర్తయిన ఈ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి.
- తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్.

: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

మిగతా 4లో



## అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన దుబ్బాక : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలలో అర్హులైన వారందరికీ అవకాశం కల్పించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు.జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కొండా సురేఖ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీలు కలెక్టర్ లతో భూ భారతి రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం లో నూతన ఇళ్ల నిర్మాణం కోసం అధిక సంఖ్యలో ఆసక్తి చూపుతున్నారని అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గం లో పలు గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు చిన్న చిన్న పనుల మూలంగా గృహప్రవేశాలు ఆగిపోయాయని వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. యాసంగి నాట్లు పూర్తి అవుతున్నాయని రైతు భరోసా రైతులందరికీ అందేలా చూడాలని కోరారు.రైతు కూలీలు కౌలు రైతులందరికీ ఇందిరమ్మ భరోసా అందేలా చూడలని కోరారు. ఈసందర్భంగా నియోజకవర్గం లోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దుబ్బాక నియోజకవర్గం లోని ప్రాజెక్ట్ కాలువలు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# అక్రమ కలప రవాణ

- నిద్రావస్థలో అధికారులు
- జేబులు నింపుకుంటున్న అక్రమార్కులు



మిగతా 4లో

## క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన : ఎమ్మెల్యే సునీత రెడ్డి



మిగతా 8లో

## బండ మల్లన్న జాతరలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**- బండ మల్లన్న టెంపుల్ కు 25 లక్షల రూపాయలతో సిసి రోడ్ ను మంత్రి సహకారంతో మంజూరు - దేవాలయానికి నీటి వసతి కల్పిస్తాం**

దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో బండ మల్లన్న జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ బండ మల్లన్న దేవాలయానికి 25 లక్షల రూపాయల సీసీ రోడ్డును మంత్రి సహకారంతో మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దేవాలయానికి నీటి ఎద్దడి ఉన్నదని తన దృష్టికి వచ్చిందని తొందర్లోనే నీటి వసతి కల్పిస్తామని తెలిపారు. సంక్రాంతి రోజు బండ మల్లన్న జాతర జరగడం చాలా విశేషకరమని తెలిపారు. వీరారెడ్డి పల్లి జంగాపల్లి గాజులపల్లి గ్రామాలకు చెందిన ఎడ్లబండ్లతో గుడి చుట్టూ తిరగడం చాలా సంతోషకరమని దీన్ని ఇక్కడి ప్రజలు సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఈ సంక్రాంతి నుండి దుబ్బాక నియోజకవర్గం లో పాడిపంటలు బాగా పండి రైతులకు అధిక లాభాలు రావాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని మల్లన్న స్వామిని కోరుకున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ తాజా మాజీ సర్పంచ్లు గుండా శంకర్, ఆరుట్ల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డిపల్లి చిన్న నరసింహారెడ్డి చాట్లపల్లి బాల గౌడ్ నవీన్ గౌడ్ మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత వంజరి సత్యనారాయణ బొమ్మర శ్రీధర్ కొరంద రవీందర్ రెడ్డి పాతూరి భూపాల్ రెడ్డి బాల్తే వెంకటేశం భూంపల్లి భీమ్ రావు గాజుల రమేష్, పుద్దోజి ప్రభాకర్ చారి కూతురి చందు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారులకు గాలిపటాలు పంపిణీ



కుకునూరుపల్లి, మేజర్ న్యూస్ : సంక్రాంతి పురస్కరించుకొని కుకునూరు పల్లి మండల కేంద్రంలో బుధవారం ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్, కుకునూరుపల్లి గ్రామఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 300 మంది చిన్నారులకు గాలిపటాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కాసం నవీన్, గ్రామ అధ్యక్షులు గంగిశెట్టి పాండురంగం, ఉప్పల పాండురంగం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్, ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ అధ్యక్షులు ఉప్పల రాజు, సెక్రెటరీ వేముల శివప్రసాద్, గంగిశెట్టి పవన్,. మాజీ అధ్యక్షులు కొమురవెల్లి సంతోష్, బాలయ్య, నాగరాజు, సంతోష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్, వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్

గజ్వేల్ మేజర్ న్యూస్ : యువత క్రీడల్లో రాణించాలని జగదేవపూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ద నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ ను గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు నేటి తో ముగింపు కార్యక్రమానికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొని ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ ఎక్బల్. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు, మాజీ వార్డు సభ్యులు మహేష్, సత్యం, అలిమ్, గణేష్, కరుణాకర్, బాల్ నరసయ్య, యువకులు శ్రీను, కనకయ్య, భాస్కర్, బాబు, రాజు, భాస్కర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



### సంగారెడ్డిలో ఈనెల 25న భారీ బహిరంగ సభ ప్రదర్శనలో పాల్గొనండి

**- సిపిఎం ఎర్రజెండా మహాసభలకు ముమ్మర ఏర్పాట్లు... - 17న జిల్లా వ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణలు - జనవరి 25న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్ రాక - సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు - సిపిఎం బహిరంగ సభ పోస్టర్ విడుదల**




సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలో తొలిసారిగా జరుగుతున్న సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని, ఈ సందర్భంగా జనవరి 25న సంగారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభ-ప్రదర్శనలో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సిపిఎం ప్రతినిధి బృందంతో కలిసి బహిరంగ సభ పోస్టర్ను కేవల్ కిషన్ భవన్లో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా ఈ నెల 17న జిల్లావ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 25న సంగారెడ్డి ఐ బి నుండి జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభ లో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు తో పాటు సిపిఎం జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో సిపిఎం బలమైన కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాల నిర్వహించి ప్రజల మద్దతు పొందిందన్నారు. ఇప్పటికే సిపిఐ(ఎం) విధానాలు, పోరాటాలు, ఎర్రజెండా గొప్పదనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి మహాసభల ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎర్రజెండా మహాసభలకు సహకరిస్తున్నారని తెలిపారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో సిపిఎం పని చేస్తుందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరం మల్లేశం, మానిక్, సాయిలు, నర్సింలు, నాయకులు కృష్ణ, భూషణం, కొండల్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జననేస్తం దిన పత్రిక నూతన క్యాలెండరును ఆవిష్కరణ

### - నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని బుధవారము రోజున జననేస్తం దిన పత్రిక రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండరును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన స్వహస్తాలతో ప్రారంభించి తన మిత్రులకు అందజేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ జననేస్తం వార్త పత్రిక నిరంతరం ప్రజల సమస్యలతో పాటు, ముఖ్యమైన సమాచారంతో, సామాజిక దృక్పథంతో పనిచేస్తుందని కొనియాడారు. వార్త పత్రిక మీడియాలో జననేస్తం పత్రిక చాలా ప్రఖ్యాతిగాంచిందని, జిల్లాలో మరియు రాష్ట్ర నలుమూలల జరిగే ప్రతి ఒక్క సమస్యను వార్త రూపకంగా మలిచి, పాత్రికేయులు సేకరించిన వార్తలను ప్రజలకు అందిస్తున్నారని అందుకు జననేస్తం రిపోర్టర్లను వారు అందిస్తున్న సమాజ సేవలన్ని అభినందనీయం అని పులి మామిడి రాజు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జననేస్తం ఎడిటర్ ఎల్గొయి ప్రభాకర్, కె. శ్రీధర్ కుమార్ జర్నలిస్ట్ లీడర్, సి హెచ్. కిరణ్ కుమార్ జర్నలిస్ట్, సతీష్ తివారీ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

### ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం, తెలంగాణ రాష్ట్రం నూతన క్యాలండర్ ఆవిష్కరణ

**- ఆవిష్కరించిన పులి మామిడి రాజు**

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణం లోని తన క్యాంపు కార్యాలయంలో తమ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ న్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ముందుగా ఎస్సీ ఎస్టీ తెలంగాణ రాష్ట్రం నాయకులకు మరియు ఉపాధ్యాయుల అందరికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సిఎస్టీయుఎస్ అనేది నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలను తీర్చే కోణంలో దూసుకెళ్తుందని, ఇట్టి సంస్థలో పనిచేస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి పేరు పేరున రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చవాన్ సుభాన్ సింగ్ స్టేట్ జి.ఎస్, కుర్ర చంద్రశేఖర్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్, పెద్దాపురం దుర్గయ్య డిస్టిక్ ప్రెసిడెంట్, పల్లె శ్రీనివాస్ ముదిరాజ్ కంది విలేజ్, ఎల్గొయి ప్రభాకర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్



కొడిపల్లి మేజర్ న్యూస్: నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత రెడ్డి సహకారంతో మండలానికి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు బుధవారం నాడు అందజేశారు. మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన మంగమ్మ కు 19500 రూపాయలు, బురుగడ్డ గ్రామానికి చెందిన డిండి లక్ష్మి 60000, షేరితండ చెందిన జన్సీ 19000, నర్సింలు కు 22000 రూపాయలను సిఎంఆర్ఎఫ్ చెక్ లను అందజేశారు. కార్యక్రమంలో కుత్బుద్దీన్ ,నర్సింలు ,ఆంజనేయులు ఉన్నారు.

## ప్రజలు, ప్రకృతి సహకారంతో కైట్ ఫెస్టివల్ విజయవంతమైంది

## ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపిన మాదిరి ప్రిథ్వీ రాజ్

పటాన్ చెరు మేజర్ న్యూస్....ప్రకృతి సహకరించడం, ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనడం వల్ల.. గతం కంటే భిన్నంగా ఈసారి కైట్స్ ఫెస్టివల్ విజయవంతమైందని బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సంతోషం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ పతంగుల పండగలో పాల్గొనడం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పతంగులు ఎగరవేసేందుకు ప్రకృతి కూడా ఎంతగానో సహకరించిందని ఆయన వివరించారు. మకర రాశిలో ప్రవేశించిన సూర్యుడు ప్రజలందరిపై చల్లని చూపును ప్రసరించాలని ఆయన కోరుకున్నారు. దక్షిణాయనం పూర్తయ్యి ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభం అయిందన్నారు. మకర సంక్రాంతితో ప్రారంభమైన ఉత్తరాయణ పుణ్యకాలంలో అందరికీ శుభాలు జరగాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో పండగలను ఇదే ఉత్సాహంతో నిర్వహించుకుందామని ఆయన అన్నారు. అందుకు తగిన శక్తిని ప్రసాదించాలని ఆ సూర్య భగవానుడిని ప్రార్థిస్తున్నానన్నారు.



# సంబరంగా సంక్రాంతి పండుగ

**సంక్రాంతి పండుగ రోజు...కుటుంబ సభ్యులతో గుల్మోహార్ పార్క్‌ను సందర్శించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ**





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్మోహార్ పార్క్ ను బుధవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ కుటుంబ సభ్యులతో కలిసి పార్కులో సేద తీరారు.ఈ సందర్భంగా కాలనీ వాసులకు ఎమ్మెల్యే గాంధీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.పార్క్ లో కుందేలు, బాతులు ,కోళ్లు అన్ని రకాల పక్షులు ఉన్నాయి అని, అన్ని రకాల మొక్కలు ఒకే ప్రాంతంలో ఉండి ప్రజలకు స్వచ్ఛమైన ,ఆహ్లాదకరమైన వాతావరణం ఉండటం ఎంతో సంతోషమని అన్నారు.గుల్ మోహర్ పార్క్ కాలనీ కి జాతీయ స్థాయిలో అవార్డు రావడం చాలాసంతోషకరమైన విషయమని అన్నారు. పార్క్ ను జాతీయ స్థాయిలో గుర్తింపు కు తీసుకురావడానికి కృషి చేసిన కాలనీ అసోసియేషన్ ప్రతినిధులను, కాలనీ వాసులను ఆయన ప్రత్యేక అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గుల్ మోహర్ కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ ఖాసీం,ఎమ్మెల్యే గాంధీ మనవడు ఆర్య వీర్, మనవరాలు అన్య, నాయకులు కావూరి అనిల్, పోతుల రాజేందర్, కాశినాథ్ యాదవ్,అనంద్ తదితరులు పాల్గొన్నారు

# సర్వ మతాలకు నిలయం హైదరాబాద్ మహా నగరం

## –ఛత్తీస్‌ఘఢ్ ఎమ్మెల్యే కున్వర్ సింగ్ నిషాద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ మహానగరం సర్వ మతాలకు నిలయమని,తెలంగాణలో గంగా,జమున తహేజిబ్ నడుస్తుందని ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే కున్వర్ సింగ్ నిషాద్ అన్నారు. కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తోకల్సి కుటుంబ సమేతంగా పాల్గొని కైట్ స్వీట్ జోన్లను సందర్శించి, సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా పెరేడ్ గ్రౌండ్‌లో మూడు రోజులపాటు కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించడంద్వారా హైదరాబాద్ తెలంగాణ కీర్తి నలుదిశల వ్యాప్తి చెందుతుందన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ప్రసంగిస్తూ మూడు రోజుల అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్‌లో సుమారు 15లక్షల మంది పాల్గొనడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన సదుపాయాలు కల్పించిందన్నారు. 400 సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన హైదరాబాద్ మహా నగరం సర్వ మతాల సంస్కృతికి,సాంప్రదాయాలకు నిలయంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా స్టేజీమీద కళాకారులు జానపద,తెలుగు హిందీ పాటలతోపాటు తెలంగాన ఉద్యమ గీతాలు పాడుతూ అందరిని ఎంతో మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, పోలీసులు అధికార,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు శుభాకాంక్షలు

**నలంద ఛైర్మన్ మంతెన శ్రీనివాస రాజా**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఏపీ నరసాపురం పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి (యూనియన్ మినిస్టర్ ఫర్ స్టేట్) భూపతిరాజు శ్రీనివాస వర్మను హైదరాబాద్ వెంగళరావునగర్‌లోని నలంద విద్యా సంస్థల ఛైర్మన్ మంతెన శ్రీనివాస రాజా మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర మంత్రికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రాజా మాట్లాడుతూ భూపతిరాజు శ్రీనివాస వర్మతో తమకున్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేశారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో ఏపీ గిడ్డంగుల శాఖ ఛైర్మన్ తదితరులున్నారు.

# సంక్రాంతి పండుగ పర్వదినాలు సమైక్యతకు చిహ్నం : డాక్టర్ రవిశేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ పతంగులను ఎగురవేయడము కులమతాలకు అతీతంగా ప్రాంతీయతత్వం లేకుండా సమైక్యతను చాటుదామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ మాజీ అధికారప్రతినిధి డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. మంగళ, బుధ వారములు యువతకు పతంగులు పంపిణీ చేసిన డాక్టర్ రవిశేకర్‌రెడ్డి వెంగళ్‌రావ్‌నగర్ కాలనీలో స్వయంగా పతంగులను ఎగురవేసి డిజె సౌండ్స్‌తో యువతి యువకుల్లో ఉత్సహాన్ని నింపారు. చైనా మాంజా అతి ప్రమాదకరమని దీనిపై యువతి యువకులు అవగాహన పెంచుకొని తద్వారా ప్రమాదాలను నివారించాలని డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి సూచించారు.

# బిజెపి, ఆల్వాల్ డివిజన్ అధ్యక్షునిగా కార్తిక్ గౌడ్



ఆల్వాల్, మేజర్ న్యూస్ :బిజెపి అధిష్టానం అల్వాల్ డివిజన్ అధ్యక్షుడిగా కార్తీక్ గౌడ్ రెండవసారి ఎన్నికైనారు తనపై ఉంచిన నమ్మకం ను వమ్ము కాకుండా కార్యకర్తలు అందరిని కలుసుకొని పార్టీని ముందుకు తీసుకు వెళ్ళడమే తన ప్రధాన ధ్యేయమని కార్తీ గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృత్ఞతలు తెలిపారు. ఆల్వాల్ డివిజన్ బి. జె. పి. అధ్యక్షునిగా తిరిగి ఎన్నికైనందుకు కార్తీక్ గౌడ్ ను ఎం. పి. ఈటల రాజేందర్ అభినందించారు ఈ కార్యక్రమంలో మాణిక్య రెడ్డి బాబి అధికారి ఆర్ అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు

# తెలంగాణలో అరాచక పాలన కొనసాగుతోంది : లోక్ దళ్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం లో ఆరాచక, నియంతృ త్వ పాలన కోన సాగుతోందని, భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు మండిపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ, ముఖ్యమంత్రి పాలన పై దృష్టి పెట్టకుండా, ప్రతిపక్ష పార్టీల నాయకులను వేధించడమే లక్ష్యం గా పాలన నడుస్తోందని విమర్శిం చారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, వారి దృష్టి మల్లించడానికి గత ప్రభుత్వం పై నిందలు వేస్తూ కాలం గడుపుతున్న ముఖ్యమంత్రి ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారని ఆరోపించారు. ప్రశ్నించే వ్యక్తుల పై అక్రమ కేసులు, బెదిరింపులు, దాడులు, మానసిక వేధింపులకు పాల్పడడం ప్రభుత్వానికి శ్రేయస్కారం కాదని పుల్లూరు హితవు పలికారు. ఎమర్జెన్సీ కాలాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రుణమాఫీ ఏమయిందని పుల్లూరు ప్రశ్నించారు.కుల గణన ఎక్కడ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని, అధికారులు పూర్తి స్థాయిలో ఇంటింటికి తిరగలేదని, పూర్తి స్థాయిలో సర్వే జరగలేదని పుల్లూరు ఆరోపించారు.

# చిన్నారులకు గాలిపటాలను పంపిణీ చేసిన బీజేపీ కీర్తి హర్షకిరణ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ పురస్కరించుకొని బీజేపీ నాయకులు శ్రీనివాస్ నగర్‌లో మేకల కీర్తి హర్షకిరణ్ చిన్నారులకు గాలిపటాలు, దారాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సాయి యాదవ్, సతీష్, నాగరాజ్, రాము, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలి

✦ లబ్ధిదారుల ఎంపికలో ఫిర్యాదులు రావద్దు. ✦ నిర్మాణం పూర్తయిన ఈ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి. ✦ తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్.

**: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి, మెగా న్యూస్ ప్రతినిధి.... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులో మంజూరు పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లాలోని, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ద్వేషించి కలెక్టర్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు , ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు తదితర పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఈ విధమైన ఫిర్యాదులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వేలో పెండింగ్ ఉన్న లబ్ధిదారుల వివరాలు సేకరించి తుది జాబితాను ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. గతంలో నిర్మించి లబ్ధిదారులకు అందజేయని రెండు పడక గదుల ఇండ్లు వెంటనే లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సంపూర్తి ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రెండు పడక గదుల ఇండ్ల వద్ద అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పరదర్శకతతో జరిగేలా గ్రామాలు వార్డులలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. 2025 జనవరి 26 న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు అందించే కార్యక్రమాలు చెపుట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల విజయవంతం కోసం రెవెన్యూ పంచాయతీరాజ్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఇలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూభారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. తమ భూములకు సంబంధించి వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉంటుందని ఈ దిశగా ఆలోచన చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్గా తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలీ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేయున్నట్లు తెలిపారు నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పని చేసిన వారు లబ్ధిదారులుగా గుర్తించాలని కలెక్టర్ సూచించారు. జనవరి 26 నాటికి జిల్లాలోని మున్సిపాలిటీలు అన్ని గ్రామ పంచాయతీలలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి కావాలన్నారు. అధికారులు పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరిగేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గతంలో అమలుకు మార్గదర్శకాల మేరకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు వన్ రేషన్ వన్ స్టేట్ గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియలు చేపట్టాలని సూచించారు. వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తలతో అధికారులు వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయాలన్నారు. ఈ వీడియో సమీక్ష సమావేశంలో, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ చలపతిరావు రెవిన్యూ డివిజనల్ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కలప రవాణ

**- నిద్రావస్థలో అధికారులు**

**- జేబులు నింపుకుంటున్న అక్రమార్కులు**



రేగోడు సూర్య మేజర్ న్యూస్: మెదక్ జిల్లాలోని రేగోడు మండలంలో అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా అక్రమ కలప వ్యాపారం జోరుగా సాగుతోంది. అక్రమార్కులు మాత్రం పచ్చని చెట్లను నరికి వేస్తూ.. పర్యావరణాన్ని హరిస్తూ జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈతంగమంతా అధికారుల కార్యాలయాల ముందు నుంచే నడుస్తున్నా చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా రేగోడు మండలంలో పచ్చని చెట్లను నరికి వేస్తూ ప్రకృతిని కాలరాస్తున్నారు. గత కొన్ని నెలల నుంచి అక్రమ కలప వ్యాపారం జోరుగా సాగుతున్నా పట్టించుకునే వారు లేరని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెట్లను పెంచేందుకు ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఇక్కడ మాత్రం చెట్లను నరికేస్తూ లారీల్లో తరలిస్తున్నారు. చెట్లను కొట్టేయాలంటే అధికారుల అనుమతి తప్పనిసరి. నిబంధనలకు విరుద్ధంగా కలప వ్యాపారం జరుగుతున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రేగోడు మండలంలోని టీ.లింగంపల్లి మీదుగా జహీరాబాద్ వైపుగా మంగళవారం రాత్రి లారీలో కలప తరలించారు. ఇలా రోజు కలప రవాణా జరుగుతున్నా .. అధికారులు పట్టుకోకపోవడం ఏమిటో ప్రశ్నార్థకంగా మిగులుతుంది. ఫారెస్ట్ సెక్షన్ అధికారి వివరణ: పై విషయంపై ఫారెస్ట్ సెక్షన్ అధికారి రమేష్ ను బుధవారం వివరణ కోరగా.. చెట్ల నరికివేత, తరలింపు పై పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఏటిగడ్డ కిష్టపుర్ లో ఘనంగా ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా నిర్వహించిన

## సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుం:కుంట నర్సారెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్: గజ్వేల్ పట్టణంలోని అర్ అండ్ అర్ కాలనీ ఎటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో ఏ ఏం సి డైరెక్టర్ వై నరసింహారెడ్డి, గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, ఏ ఏం సి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఏఏంసి డైరెక్టర్ వై నర్సింహారెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గ్రామ యువతులు పాల్గొని సంస్కృతి సంప్రదాయాల కు అద్దం పట్టే విధంగా ముగ్గులు వేయడం చాలా సంతోషకరమైన విషయంఅని ఇట్టి కార్యక్రమం నిర్వహించిన సమీర్, గ్రామ యువత చెప్యాల రాజశేఖర్ రెడ్డి, కూరాకుల రమేష్, లాస్కరి సత్తయ్య, వై ప్రమోద్, అర్ కిష్టా గౌడ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగం రమేష్ గౌడ్, కర్ణకర్ రెడ్డి ఏ ఏం సి డైరెక్టర్ , అమరేందర్ రెడ్డి, దప్పు గణేష్, రమేష్, నక్క రాములు గౌడ్ గజ్వేల్ ప్రధాన కార్యదర్శిగ్రామ యువకులు తదితరులు పాలొగొన్నారు.

## ఘనంగా ఏనుగు అంబారి పై అయ్యప్పస్వామి స్వర్ణాభరణాలు ఊరేగింపు మహోత్సవం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : మకర సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాహితీ రాము గురుస్వామి ఆధ్వర్యంలో ఏనుగు అంబారి పై అయ్యప్పస్వామి స్వర్ణాభరణాలు ఊరేగింపు మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంజీవ్ నగర్ హనుమాన్ మందిరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించిన జ్యోతిర్వాస్తు విద్యాపీఠం మహేశ్వర శర్మ సిద్ధాంతి... పాత బస్టాండ్ శ్రీ నవరత్నాలయ దేవస్థానం వరకు కేరళ వాయిద్యాలు మహిళల కోలాటం అయ్యప్ప స్వాముల ఆటపాటలతో వైభవంగా జరిగిన ఊరేగింపు మహోత్సవం లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, అధ్యక్షులు జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ కోశాధికారి విశ్వనాథరావు, ఆలయ కమిటీ సభ్యులు గురు స్వాములు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## కోడూరులో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**- హాజరైన ఎస్సై దంపతులు - విహెచ్పి రాష్ట్ర నాయకులు**



పుల్కల్. మేజర్ న్యూస్బీ మండలంలోని కోడూరు గ్రామంలో సంక్రాంతి సంబరాలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చిన్నారులకు విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు అందులో మూడు విభాగాలు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులు ప్రధాన చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విహెచ్పి రాష్ట్ర నాయకులు బ్రహ్మ నందం, పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ దంపతులు హాజరై పండగ విశిష్టత గురించి,జాగ్రత్తల గురించి వివరించారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ సుభాష్ చంద్ర గ్రామ మాజీ సర్పంచ్ భూమిరెడ్డి, గ్రామ పెద్దలు శ్యామయ్య, యువకులు శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నాగు ముదిరాజ్



గజ్వేల్ మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ బీజేపీ సీనియర్ నాయకుడు నాగు ముదిరాజ్ తమిళనాడు వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగు ముదిరాజ్ మాట్లాడుతూ తమిళనాడు కు చెందిన బీజేపీ క్రియాశీల కార్యకర్త బోరు బండి పై పనిచేస్తూ ఉన్న క్రమంలో బోర్ బండి నుంచి గజ్వేల్ బైపాస్ వద్ద రోడ్డుపై వదిలిపెట్టారని తను తమిళనాడు వెళ్లడానికి దారి ఖర్చుల కోసం గజ్వేల్ బిజెపి కార్యాలయానికి రావడం జరిగిందని అన్నారు. అతనికి దారి ఖర్చుల నిమిత్తం బిజెపి నాయకులు మనోహర్ యాదవ్, నాయిని సందీప్, బారు అరవింద్, సురేష్, బండారు మహేష్ టి తదితరులము తమిళనాడు వ్యక్తికి దారి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు

## ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు

# అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణ

### : అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, కొండా సురేఖ



ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన పథకాల అమలు విధివిధానాలు, లబ్దిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల పై మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ భారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని మంత్రి సురేఖ కలెక్టర్లకు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందేలా కఠినంగా విధివిధానాలను అమలు చేయాలని నిర్దేశించారు. రియల్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, లే ఔట్ భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్ళు నిర్మించిన భూములు తదితర భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవల వినియోగించుకోవాలని సూచించారు. తమ భూములకు సంబంధించిన వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వుంటుందని, ఈ దిశగా ఆలోచన చేయాలని మంత్రి సురేఖ కలెక్టర్లకు సూచించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్ తీసుకుంటున్నట్లు మంత్రి కలెక్టర్లకు తెలిపారు. ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందివ్వనున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పనిచేసినవారు లబ్దిదారులుగా గుర్తించబడతారని తెలిపారు. గ్రామ సభలను నిర్వహించి మార్గదర్శకాల అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఆయా జిల్లాల్లోని జాబ్ కార్డుల వివరాలను మంత్రి సురేఖ ఆరా తీశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా అమలు చేస్తున్న విధివిధానాలను మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన పై మంత్రి సురేఖ కలెక్టర్లను ఆరా తీశారు. జనవరీ 26 నాటికి లబ్దిదారుల జాబితాను వెల్లడించే విధంగా సన్నద్ధంగా వుండాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలతో సంప్రదించి లబ్దిదారులు ఎంపిక పూర్తి పారదర్శకతతో జరిగేలా కార్యాచరణను అమలు చేయాలని కలెక్టర్లను మంత్రి నిర్దేశించారు. గతంలో అమలు చేసిన మార్గదర్శకాల మేరకే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు వుండేలా చర్యలు తీసుకోవడంతో పాటు 'వన్ రేషన్ %-% వన్ స్టేట్' గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. నిరుపేద వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూర కావాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. కొత్తగా అమలు చేయనున్న పథకాలకు సంబంధించి ఎమ్మెల్యేలు హరీష్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు



అడిగిన ప్రశ్నలకు మంత్రి సురేఖ సమాధానమిచ్చారు. పథకాలు అమలు నిరంతర ప్రక్రియని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనాలు దక్కుతాయని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. నూతన పథకాల అమలుకు సంబంధించి మండల స్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల సందేహాలను తీర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నియోజకవర్గాల స్థాయిలో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి, తనను చేర్చాలని, దీంతో పథకాల అమలు తీరును తెలుసుకోవడానికి తనకు అవకాశముంటుందని మంత్రి సురేఖ ప్రజాప్రతినిధులకు కోరారు. సర్వసన్నద్ధంగా వుండి జనవరి 26 నుంచి నూతన పథకాల అమలులో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనబర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నిర్లక్ష్యం వహించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి సురేఖ హెచ్చరించారు. అతి త్వరలో మరో మీటింగ్ ద్వారా నూతన పథకాల అమలు పై కూలకషంగా చర్చిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. ఈ వీడియో సమీక్ష సమావేశంలో, ఉమ్మడి మెదక్ జిల్లాకు పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి మెదక్ జిల్లా నోడల్ ఆఫీసర్ హరి చందన, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ చలపతిరావు రెవిన్యూ డివిజనల్ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సరదా సంక్రాంతి సంబరాల్లో మండల యూత్ మాజీ అధ్యక్షుడు బాసిత్ పటేల్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సంక్రాంతి పండగ సందర్భంగా రంగురంగుల గాలిపటాలు ఎగురవేస్తూ ఆటపాటలతో నడుమ సంక్రాంతి సంబరాలు గ్రామ యువకులతో సంబరాలు జరుపుకున్నారు రంగవల్లులు, గొబ్బెమ్మలు గాలి పటాలు నోరూరించే పిండి, వంటలు..హరిదాసు పాటలు బసవన్న ఆటలతో పాటలతో పల్లెల్లలో సంక్రాంతి పండగ నెలకొంది. రాయికొడ్ మండల వ్యాప్తంగా ప్రతి ఇంట, ప్రతి వాకిట్ట రంగురంగుల ముగ్గులతో రంగులతో ఆకట్టుకునే ముగ్గులు,గొబ్బెమ్మలు,సంక్రాంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.పండగకి సెలవులు రావడముతో వలస వెళ్లిన వారు స్వగ్రామాలకు చేరుకొని సంక్రాంతి పండగను అంగరంగ వైభోగంగా సంక్రాంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.మహిళలు ఇంటి ముందు ముగ్గులలో మునిగిపోయారు.పిల్లలు,పెద్దలు పతంగులను ఎగరవేయడములో నిమగ్నమయ్యారు.పల్లె పట్టణ విధులకు కొత్త సంబరాలను తెచ్చింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ పటేల్, సందీప్ శ్రీకాంత్ పాండు అనిల్ చైతు ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన : ఎమ్మెల్యే సునీత రెడ్డి



కొల్చారంమేజర్ న్యూస్: కొల్చారం మండలంపైతర క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి , పైతర గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతులు అందజేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ సంతోష్ మేఘమాల, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి , నరేందర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్త, అరిగె రమేష్ ,నర్సింలు,పడిగె నర్సింలు, సూరారం నర్సింలు ,ఎల్లమయ్య,సుధాకర్ రెడ్డి,శ్రీశైలం రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సమీర్ ,సాకేత్ గౌడ్ , నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు హాజరుకావడం జరిగింది.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



బెజ్జంకి,సూర్యన్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లో తన నివాసంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఎం కు పుష్పగుచ్ఛం అందజేసిద సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.అయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా కష్టపడి పనిచేయాలని సీఎం పిలుపునిచ్చారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ తెలిపారు.అంతకు ముందు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని కుకునూరుపల్లి ఎఎస్ఐలు జనార్ధన్, సువర్ణ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద బుధవారం రోడ్డు భద్రత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఎస్ఐలు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణమూర్తి, రమేష్,సుధాకర్, ప్రయాణికులు పాల్గొన్నారు.

## శంభు దేవాలయం క్యాలెండర్ ఆవిష్కరణ



కొండపాక, మేజర్ న్యూస్ : ఆరోగ్య ప్రదాత దుద్దెడ శంభు దేవుని క్యాలెండర్ను బుధవారము ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర సేవాసమితి ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బ్రహ్మభట్ల శ్రీనాథ శర్మ సిద్ధాంతి రూపొందించిన పంచాంగం ఆధారంగా క్యాలెండర్ ను రూపొందించినట్లు వివరించారు. హైందవ సంస్కృతి సంప్రదాయాలతో కూడిన ఖచ్చితత్వం మేరకు క్యాలెండర్లో తిథి, నక్షత్రాలను పొందుపరిచినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఈనెల 24, 25, 26 తేదీలలో జరగబోయే శంభుదేవుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేసామన్నారు. దాతల సహకారంతో ఈ ఏడాది ఉత్సవాలను అత్యంత కనుల పండుగ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 26 చివరిదైన ఆదివారం రోజు మహా అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. అంతకుముందు నిర్వహించే పార్వతి దేవి స్వయంభువుని కళ్యాణ మహోత్సవానికి భక్తులు భారీగా తరలిరావాలని కోరారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ ,కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు పెద్ది కుమారస్వామి, మంచాల కృష్ణమూర్తి, అమిరిశెట్టి వెంకటేశం ,నూనె కుమార్ యాదవ్, మంచాల చిన్న శ్రీనివాస్ , పబ్బోజు రాజయ్య, దేశాయిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ పరిరక్షణ కోసం ఆర్ఎస్ఎస్ నిరంతర కృషి : మెదక్ విభాగ్ కార్యవాహ బోలా నాగభూషణం

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : భారతీయ సంస్కృతి సంప్రదాయాలు సనాతన ధర్మ పరిరక్షణ కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ నిరంతరం కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ బోల నాగభూషణం అన్నారు.. పెద్ద శంకరం పెట్టలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సంక్రాంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. మన జీవన విధానంలో ప్రకృతికి అనుగుణంగా పండుగలు జరుపుకుంటున్నాం అన్నారు.. ప్రస్తుతం సూర్యుడు ఉత్తరాయణ కాలంలోకి రావడంతో పాటు మకర రాశిలో ప్రవేశించడం వల్ల మకర సంక్రాంతిని జరుపుకుంటున్నామని పండుగ విశిష్టతను వివరించారు.. సమ-రసత అనే భావనతో అందరూ కలిసి పండుగలు జరుపుకోవాలని అన్నారు.. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా గతి విధులు పేరుతో కుటుంబ ప్రబోధన్.. సామాజిక సమరసత.. పర్యావరణం.. ధర్మజాగరణ.. గ్రామీణ వికాస్... పౌర హక్కులు ద్వారా చేస్తున్న పనులను స్వయం సేవకులు అందరికీ వివరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధు.. జిల్లా పర్యావరణ ప్రముఖ రవివర్మ.. మాజీ ఎంపీటీసీ సుభాష్ గౌడ్ కందుకూరి రవీందర్..



మల్లేశం.. దస్వంత్ .. ఆర్ఎస్ఎస్.. వి హెచ్ పి బాధ్యులు జైహింద్ రెడ్డి.. సీతారామారావు.. సతీష్ గౌడ్ .. శ్రీనివాస్ . ఆనంద్ కుమార్ ..సంతోష్ కుమార్.. మధు.. శ్రీకాంత్ శైలేష్.. అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ కల్యాణ మండపంలో సామూహిక నోములు

### -పంచ కల్యాణాలు, బృందావనం, గాజుల బండి నోములు - అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పెద్దశంకరంపేట పట్టణంలో మకరసంక్రమణ మహోత్సవాన్ని పురస్కరించుకొని సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పెద్దశంకరంపేటలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా టీటీడీ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య మహిళలు పంచ కళ్యాణాలు, బృందావనం, గాజుల బండి నోముల కార్యక్రమం సామూహికంగా నిర్వహించారు. మహిళలు సీతారాములు, శివ పార్వతులు, రుక్మిణీ కృష్ణుడు, గణేస్ సిద్ధి, లక్ష్మి నారాయణ విగ్రహాలకు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోశ్యరణలతో సామూహికంగా కళ్యాణాలు నిర్వహించి సామూహికంగా నోములు నోముకున్నారు. బెల్లం ముద్దలు, శనగపప్పు పాలటుకులు, రవ్వ, బస్మం, పెరుగు అటుకులు, కొబ్బరి పొడి, బెల్లం పొడి, తదితర వస్తువులతో సామూహికంగా నోములు నోముకొని ముత్తయిదులకు నోములు ఇచ్చిపుచ్చుకున్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో మహిళలు ఇళ్ల వాకిళ్లలో అందంగా అలంకరించి పలు రకాల రంగులతో ముగ్గులు వేసుకున్నారు. గొబ్బెమ్మలు, చెరకుగడలు, రేపల్లును వాకిళ్లలో ఉంచి పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు కేరింతలు కొడుతూ గాలిపటాలు ఎగిరవేశారు. గృహలలో చిన్నారులకు బోడపల్లు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కె.లక్ష్మి, మహిళా ఆర్యవైశ్యసంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన, చకిలం విశాల, తదితరులున్నారు.

## నాల చుట్టూ రేకుల కంచ

**- పూర్తిగా నీటిని డైవర్ట్ చేసిన వెంచర్ యజమాని**

**- నాలాపై అక్రమ నిర్మాణాలు**

**-పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు**



అమీన్ పూర్, మేజర్ న్యూస్ : అమీన్పూర్ మండల పరిధిలోని గండిగూడెం కాలనీకి వెళ్లే దారిలో ఉన్న నాలను కబ్జా చేసిన వెంచర్ యాజమాన్యులు, నిత్యం బొల్లారం, ఆసానికుంట, గండి చెరువు, కాజిపల్లి,బాచుపల్లి-మల్లంపేట్ -తదితర ప్రాంతాల నుండి నీరు ప్రవహిస్తున్న నాలను వెంచర్ యాజమాన్యాలు, సుట్టు -రేకుల షెడ్డు -నిర్మించి-నీటిని డైవర్టు చేసి మళ్లించారు. నాలాకు అవతలపక్క వారి ల్యాండ్ ఉండడంతో నాలా చుట్టూ రేకులు నిర్మించి నాలను కనుమరుగు చేస్తున్న- గానీ- ఇరిగేషన్ అధికారులు మాత్రం ఇటు పక్క కన్నెత్తి చూడని పాపన పోలేరు. తెలంగాణ ప్రభుత్వం నాళాలు- చెరువు కుంటలు ၊ కబ్జాలకు గురవుతే తక్షణమే చర్యలు తీసుకుంటున్నారూ. గానీ -గండిగూడెంలో మాత్రం నాలను పూర్తిగా కబ్జా చేస్తున్న గాని అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా తక్షణమే నాల ప్రవాహ తీరును పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరారు.

## యువకులు అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలి : బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: యువకులు అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలి, యువకులు సమయం దొరికినప్పుడల్లా స్పోర్ట్స్ లో పాల్గొంటూ పుస్తకాలు చదవాలని బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి టోర్నమెంట్లో గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం కార్యక్రమంలో పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలం బుజిరంపేట గ్రామంలో క్రికెట్ టవర్నమెంట్ గత మూడు రోజులుగా గ్రామ యువకులు నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ లో నాలుగు టీం లు పాల్గొనగా బుధవారం నాడు ఫైనల్స్ జరగగా విన్నర్ గా కౌడిపల్లి గోపాల్ టీం, రన్నర్ గా వంగపల్లి వెంకటేశం టీం నిలిచారు. అనంతరం బిజెపి జిల్లా నాయకులు కాజీపేట రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణలో భుజంపేట గ్రామం మద్యపాన నిషేధంలో ఆదర్శ గ్రామంగా నిలిచిందని,యువకులు కూడా ఆదర్శప్రాయంగా నిలవాలని చెడుకు తావివ్వకుండా చెడుదారులు తప్పకుండా ఉండాలని అలాగే మద్యానికి బానిస కాకుండా ఉండాలని ఈ సందర్భంగా యువకులకు ఉద్దేశించి మాట్లాడారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో విన్నర్ మరియు రన్నర్ లకు రఘువీరా రెడ్డి, వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ సర్పంచ్ లు యాదాగౌడ్, లక్ష్మణ్ లు , పట్లోల సిద్ది రాములుల చేతుల మీదుగా బహుమతుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రఘువీరా రెడ్డి, వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, మాజీ సర్పంచ్ లు యాదాగౌడ్, లక్ష్మణ్, పట్లోల సిద్ది రాములు , మంగలి మధు, గాజుల నర్సింలు, ముక్క అనిల్, తునికి రమేష్, ముక్క పెంటయ్య, కౌడిపల్లి గోపాల్, వంగపల్లి వెంకటేశం, మహిపాల్, మహేందర్, కమ్మరి కృష్ణ, నెల్లి రమేష్ బుజిరం పేట, వెంకటాపూర్ , పీర్యా తాండా యువకులు పాల్గొన్నారు.

## సృజనను ప్రదర్శించి...విజేతలుగా నిలిచి



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గూడెం గ్రామంలో పవనపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సంస్కృతి సంప్రదాయాలను వెలికి తీయాలని ఉద్దేశంతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు,యువతులు అధిక సంఖ్యలో పాల్గొని తమలోని సృజనాత్మకతను ప్రదర్శించి అందమైన ముగ్గులు వేసి శభాష్ అనిపించుకున్నారు.వారు వేసిన ముగ్గులు న్యాయ నిర్ణేతలను మంత్రముగ్ధులను చేశాయి.న్యాయ నిర్ణేతలుగా ఇటీవల పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు హన్మాండ్ల లక్ష్మారెడ్డి,ఉపాధ్యాయురాలు పాల్తీ అరుంధతిలు వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు.మండలోజు పవిత్ర (ప్రథమ,2తులాల వెండి),బోనాల లక్ష్మి(ద్వితీయ,1తులం వెండి),గూడెల్లి ప్రవళిక(తృతీయ,రూ.516)లకు బహుమతులు అందజేశారు.అలాగే పోటీలో పాల్గొన్న యువతులకు,మహిళలందరికి ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు.ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కలిపించేలా వేసిన ముగ్గు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు,యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సాయం అందించిన క్రికెట్ జట్టు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని సంగాయిపేట గ్రామానికి చెందిన నగరం నవాజ్ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోవడంతో బాధితుడి కుటుంబానికి 20,000 ఆర్ధిక సాయం అందజేసిన స్ పి ఎల్ ప్రీమియర్ లీగ్ కింగ్స్ లెవెన్ టీం కెప్టెన్ సంగన్న గారి మల్లేష్ గౌడ్ కొల్చారం మండలం పరిధిలోని సంగాయిపేట గ్రామానికి చెందిన పేద రైతు నగరం నవాజ్ ఇల్లు నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు షాక్ సర్క్యూట్ తో దగ్ధమైంది సుమారు రెండు లక్షల వరకు నష్టం జరిగింది, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని యువత మొత్తం ఏకతాటిగా వచ్చి సంగాయిపేట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టు వారికి సంగన్న గారి మధుసూదన్ గౌడ్ ప్రకటించినటువంటి 20,000వేల నగదును బాధితుడు నగరం నవాజ్ గారికి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సంగన్న గారి మధుసూదన్ గౌడ్, దర్జీ రాజు, టీమ్ మెంబర్స్ ప్రశాంత్ రెడ్డి, ఉరడి నరసింహులు, నాగరాజు, కోటేశ్వర చారి, నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నిబంధనలు పాటించకపోతే చర్యలు -ఎస్సై కృష్ణారెడ్డి




బెజ్జంకి,సూర్యన్యూస్: వాహనదారులు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఎస్ఐ కృష్ణారెడ్డి హెచ్చరించారు.రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద రాజీవ్ రహదారిపై ఎస్సై కృష్ణారెడ్డి వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు.మద్యం తాగి వాహనాలు నడపడం,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు.వాహనం నడిపి సమయంలో సంబంధిత పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. కానిస్టేబుల్ రవీందర్,రమేష్,వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణ : మంత్రి కొండా సురేఖ



సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి మెదక్ జిల్లా నోడల్ ఆఫీసర్ హరి చందన, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన పథకాల అమలు విధివిధానాలు, లబ్దిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల పై మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ భారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని మంత్రి సురేఖ కలెక్టర్లకు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందేలా కఠినంగా విధివిధానాలను అమలు చేయాలని నిర్దేశించారు. రియల్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, లే ఔట్ భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్ళు నిర్మించిన భూములు తదితర భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవల వినియోగించుకోవాలని సూచించారు. తమ భూములకు సంబంధించిన వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వుంటుందని, ఈ దిశగా ఆలోచన చేయాలని మంత్రి సురేఖ కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్ తీసుకుంటున్నట్లు మంత్రి కలెక్టర్లకు తెలిపారు. ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందివ్వనున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పనిచేసినవారు లబ్ధిదారులుగా గుర్తించబడతారని తెలిపారు. గ్రామ సభలను నిర్వహించి మార్గదర్శకాల అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఆయా జిల్లాల్లోని జాబ్ కార్డుల వివరాలను మంత్రి సురేఖ ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా అమలు చేస్తున్న విధివిధానాలను మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన పై మంత్రి సురేఖ కలెక్టర్లను ఆరా తీశారు. జనవరీ 26 నాటికి లబ్ధిదారుల జాబితాను వెల్లడించే విధంగా సన్నద్ధంగా వుండాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలతో సంప్రదించి లబ్దిదారులు ఎంపిక పూర్తి పారదర్శకతతో జరిగేలా కార్యాచరణను అమలు చేయాలని కలెక్టర్లను మంత్రి నిర్దేశించారు. గతంలో అమలు చేసిన మార్గదర్శకాల మేరకే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు వుండేలా చర్యలు తీసుకోవడంతో పాటు 'వన్ రేషన్ %-% వన్ స్టేట్' గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. నిరుపేద వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూర కావాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. కొత్తగా అమలు చేయనున్న పథకాలకు సంబంధించి ఎమ్మెల్యేలు హరీష్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు



అడిగిన ప్రశ్నలకు మంత్రి సురేఖ సమాధానమిచ్చారు. పథకాలు అమలు నిరంతర ప్రక్రియని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనాలు దక్కుతాయని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. నూతన పథకాల అమలుకు సంబంధించి మండల స్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల సందేహాలను తీర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నియోజకవర్గాల స్థాయిలో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి, తనను చేర్చాలని, దీంతో పథకాల అమలు తీరును తెలుసుకోవడానికి తనకు అవకాశముంటుందని మంత్రి సురేఖ ప్రజాప్రతినిధులకు కోరారు. సర్వసన్నద్ధంగా వుండి జనవరి 26 నుంచి నూతన పథకాల అమలులో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనబర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నిర్లక్ష్యం వహించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి సురేఖ హెచ్చరించారు. అతి త్వరలో మరో మీటింగ్ ద్వారా నూతన పథకాల అమలు పై కూలకషంగా చర్చిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికకు గ్రామాల వారిగా టీములు ఏర్పాటు తో పాటు, గ్రామ సభల నిర్వహణకు షెడ్యూల్ తయారు చేసుకున్నట్లు దానికి అనుగుణంగా ప్రభుత్వ పథకాల అమలు అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని మంత్రివర్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా సరఫరాల అధికారి సురేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ మాణిక్యం ఈడీఎం సందీప్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డిలో కనువిందుగా సంక్రాంతి ముగ్గులు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండుగ సంక్రాంతి. ఈ పండుగ ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు భారీ ఎత్తున వాడవాడలా నిర్వహిస్తారు. ముగ్గులతో సంక్రాంతి లక్ష్మికి తెలుగు వారు ఘనంగా స్వాగతం పలుకుతారు. సంక్రాంతి ఉట్టిపడేలా వేసిన డిజైన్లలో జీవం ఉట్టిపడేలా సహజత్వానికి దగ్గరగా ఉండే రంగులను నింపి ఇంటి ముందు సంక్రాంతి గొబ్బెమ్మలతో, చెరకు గడలు, పూల అలంకారాలతో సరికొత్తగా ఇంటి ముంగిళ్లను తెలుగువారు అలంకరిస్తారు. "రావమ్మా మహాలక్ష్మి రావమ్మా.." అంటున్న హరిదాసు కీర్తనల మధ్య, కళ్లాపి చల్లిన ముంగిట ముత్యాల ముగ్గుల మధ్య కొలువైన గొబ్బెమ్మలతో మూడు రోజుల సంక్రాంతిని జరుపుకోవటం మన ఆనవాయితీ. నగరంలో సంక్రాంతి పండుగ ఉట్టి పడేలా, పల్లెటూరుని తలదన్నే విధంగా ముగ్గులు వేసి అబ్బుర పరిచారు. సంగారెడ్డి పట్టణం లోని విద్యానగర్ కాలనీ రోడ్ నంబర్ 3వ విధి లో గల 'గాయత్రీ శ్రీనివాసం అపార్ట్మెంట్' లో మహిళలు, యువతులు చిన్నారులు కలిసి మెలసి ఉల్లాసంగా, ఉత్సంగా ముగ్గులు వెయ్యడానికి ఆసక్తి చూపుతూ ముగ్గు వేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. రంగు రంగుల ముగ్గులు వేసి సంక్రాంతి పండగను ఘనంగా జరుపుకొన్నారు. తెల్లవారు జామున నుండి పొట పోటీ గా రంగు రంగుల ముగ్గులు వేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ ముగ్గును చుసిన ప్రతిఒక్కరు మై మరిచి చూస్తూనే ఉండిపోయారు, బళారే... అని ప్రశంసించకుండా ఉండలేని ప్రరిస్థితులు కనిపించాయి. ఈ 'మహా ముగ్గు' ను చూసేందుకు రెండు కళ్లు సరిపోవు.! ఎందరో ఆశ్చర్య చకితులయ్యారు. ఈ ముగ్గును అందరు ఆస్వాదించారు. ఉమ వదినమ్మ భయానికి ఈ 'ముగ్గు' ను తాకడానికి ఏ ఒక్కరు సాహసించలేక పోయారు. విద్యానగర్ కాలనీ రోడ్ నంబర్ 1 నుండి 8 వ రోడ్ తో పాటు తదితర కాలనీ లలో వాకిళ్ళు అన్ని రంగు రంగుల ముగ్గులతో సంప్రదాయంబద్ధంగా కనిపిస్తూ, ప్రజలు కుటుంబ సమేతంగా కళ కళ లాడుతూ పండుగ వాతావరణంలో పులకించిపోయారు.



## బహుమతుల అందజేత

రేగోడు సూర్య మేజర్ న్యూస్: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన రేగోడులో మూడు రోజులపాటు



నిర్వహించిన చదరంగం పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంగళవారం పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, మాజీ ఎంపిటిసి నర్సింలు చేతులమీదుగా గెలుపొందిన విజేతలకు, పాల్గొన్న వారికి మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు అంజిబాబు, ఏఎంసి డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, జర్నలిస్టలు సంతోష్ కుమార్, జర్నలిస్టులు పూర్ణచందర్, షాహేద్ అలీ, నిర్వాహకులు వడగామా మల్లప్ప, జర్నలిస్ట్ సుభాష్,రెవెన్యూ శాఖ ఉద్యోగి ఈశ్వర్, క్రాఫ్ట్ టీచర్ వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, కార్యదర్శి సత్యం యాదవ్, ఉపాధ్యాయులు సంగమేశ్వర్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్లో ప్రధమ బహుమతి గెలుచుకున్న ధర్మపూర్ టీం

రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ రేగోడ్ మండలంలోని టి లింగంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని రెండు రోజులుగా



నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది ఈ యొక్క టోర్నమెంట్లో వివిధ గ్రామాల టీం లు పాల్గొని వారి వారి ప్రతిభ కనబరిచారు శ్రీ కీర్తిశేషులు బగిలి హనుమప్ప గారి స్మారక వాలీబాల్ టోర్నమెంట్ వారి కుమారులైన బగిలి శ్రీనివాస్ కార్లు నిర్వహించిన వాలీబాల్ ఫైనల్ లో రాయికోడ్ మండలంలోని ధర్మాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ పాటిల్ ఆధ్వర్యంలో పాల్గొన్న బస్వరాజ్ ముదిరాజ్ టీం ప్రథమ బహుమతి గెలుపొందడం జరిగింది ఇట్టి బహుమతిని రేగోడ్ మండలం ఎస్సై చేతుల మీదుగా మొదటి బహుమతిగా 20111 అందించడం జరిగింది రెండో బహుమతి 10111 అందించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడ రంగంలో ఓటమిలు గెలుపులు సహజమని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో పి ఈ టి మచ్చేందర్ , కిష్టయ్య, అనిల్ కుమార్, షదుల్ పాల్గొనడం జరిగింది.

## క్యాలెండర్ ఆవిష్కరించిన టిపిసిసి అధికార ప్రతినిధి

గజ్వేల్ మేజర్ న్యూస్ .గజ్వేల్ పట్టణ కేంద్రంలో సత్యసాయి దేవాలయంలో బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో టిపిసిసి అధికార



ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ గజ్వేల్ డివిజన్ క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయనను గజ్వేల్ బ్రాహ్మణ డివిజన్ సభ్యులు చిరు సన్మానం చేశారు.